

నాగారం : మాచిరెడ్డిపల్లిలో అవిలయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

## పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ

నాగారం, మార్చి 3 : నాగారం మండలం మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మటగజం అవిలయ్య ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా ఆదివారం ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పరామర్శించారు. అవిలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ కూరం మణీవెంకన్న, అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, గొడిశాల యాదగిరి, బీఆర్‌ఎస్ మండల నాయకులు ఉమ్మల్‌రెడ్డి సుధాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మటగజం వీరన్న, బుషిపాక మైసయ్య, అంబేద్కర్, అంజయ్య, మల్లేశ్, రాజశేఖర్ ఉన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని కోటూరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త గంట ఎల్లమ్మ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఎల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్, పార్టీ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

- ట్రైనీ ఎస్పీ రాజేశ్‌మీనన్



సూర్యాపేట అర్బన్ : విద్యార్థుల ప్రదర్శనలు తిలకిస్తున్న ట్రైనీ ఎస్పీ రాజేశ్‌మీనన్

సూర్యాపేట అర్బన్, మార్చి 3 : విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ట్రైనీ ఎస్పీ రాజేశ్ మీనన్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ స్కూల్‌లో ఏర్పాటు చేసిన జయ సృష్టి–2024 సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్ బింగి జ్యోతి, జెల్లా పద్మ, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జనార్ధన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### జయ సృష్టి కార్యక్రమం అభినందనీయం : ఎంఈఓ

కోదాడ టౌన్ : జయ పాఠశాల యాజమాన్యం జయ సృష్టి పేరుతో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం అభినందనీయమని ఎంఈఓ సలీంషరీఫ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జయ పాఠశాలలో నిర్వహించిన జయ సృష్టి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జాతీయ సంస్థల్లో జయ విద్యార్థులు ప్రవేశాలు పొందడం పట్ల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

## అర్చకులకు ఆధ్యాత్మిక సేవారత్న బిరుదు



మేళ్లచెర్వు : పురస్కారం అందుకుంటున్న విష్ణువర్ధన్ శర్మ

గరిడేపల్లి, మార్చి 3 : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గల పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయ అర్చకుడు, గ్రామ పురోహితుడు రాయప్రోలు శ్రీరామయ్యశర్మ 2024వ సంవత్సరం ఉగాది పురష్కారంలో భాగంగా అర్చక ఆధ్యాత్మిక సేవారత్న బిరుదు, స్వర్ణ కంకణం, గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. పురోహితం, అర్చకత్వంనందు ప్రతిభ కనబరిచినందుకుగాను సర్ సివి రామన్ అకాడమీ సేవా సాంస్కృతిక సంస్థ, రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో సేవారత్న బిరుతు అందుకున్నట్లు చెప్పారు.

మేళ్లచెర్వు : మేళ్లచెర్వుకు చెందిన కొంకపాక శివ విష్ణువర్ధన్‌శర్మకు అర్చక ఆధ్యాత్మిక సార్వభౌమ పురస్కారం లభించింది. పురస్కారం స్వీకారంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాలి

- రాష్ట్ర భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన

చింతలపాలెం, మార్చి 3 : మహిళల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర భారత జాతీయ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు సృజన అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలన్నారు. అలాగే సమాన పనికి సమాన వేతనం అందించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, కిడ్నాపులు అరికట్టాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో మత కలహాలు రెచ్చగొడుతుందని, శాంతి భద్రతలు కోల్పోయి ప్రజలు ఇబ్బందులకు గురయ్యేలా చేస్తుందన్నారు. కార్యక్రమంలో మహిళ నాయకులు పద్మ, హైమావతి, చంద్రకళ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్



శిబిరాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్

మేళ్లచెర్వు, మార్చి 3 : ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్ అన్నారు. ఆదివారం మేళ్లచెర్వు నందు మై హోమ్ సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కామినేని హాస్పిటల్స్ హైదరాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించి మాట్లాడారు. సుమారు 600 మందికి రక్తపోటు, మధుమేహం, గుండె, మూత్రపిండాలు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చిన్న పిల్లలకు వచ్చే వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను అందజేసినట్లు తెలిపారు. యూనిట్‌హెడ్ శ్రీనివాస్‌రావు, వైద్యులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి



తిరుమలగిరి : మండల కేంద్రంలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



సూర్యాపేట టౌన్ : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం



బొడ్రాయిబజార్ : పట్టణంలోని 9వ వార్డు అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

- ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి, మార్చి 3 : పోలియో రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. 0–5 సంవత్సరాల పిల్లలందరికీ తల్లి తండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. అనంతరం వెలిశాలలో మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించారు.

### పోలియో రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత : డీఎంహెచ్‌ఓ

సూర్యాపేట టౌన్ : పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యతని, సూర్యాపేట జిల్లాను పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 0–5 పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ ఐదేండ్లలోపు పిల్లలకు బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 591 కేంద్రాల ద్వారా 95,284 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 2,364 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం మూడు రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నియంత్రణ టీకాల అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా అసంక్రమిత వ్యాధి నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, వైద్యులు హరిప్రసాద్, శివప్రసాద్, సుశాంక్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



కోదాడ టౌన్ : చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల



నేరేడుచర్ల : మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్, వైస్ చైర్మన్ సరిత



హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో చిన్నారులకు పోలియో చుక్కలను వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనారవి



సూర్యాపేట రూరల్ : కాసరబాదలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ భిక్షం



తుంగతుర్తి : ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ కవితారాములుగౌడ్



నూతనకల్ : మండల కేంద్రంలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ కళావతీసంజీవరెడ్డి



అర్వపల్లి : కుంచమర్తిలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్



మఠంపల్లి : పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ పార్వతి



పాలకవీడు : మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ గోపాల్



మునగాల : మండల కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ బిందు



మద్దిరాల : గోరెంట్ల గ్రామంలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీటీసీ వెంకన్న



ఆత్మకూర్.ఎస్ : మండల కేంద్రంలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న హెల్త్ సూపర్‌వైజర్ రంగమ్మ

## సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి

- సీపీఎం నాయకులు



హుజూర్‌నగర్ రూరల్ : ఎండిపోయిన పంటను చూపుతున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 3 : సాగర్ ఎడవ కాల్వకు నీరు విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని సీపీఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండంలోని లక్కవరంలో పర్యటించి నీరులేక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. ఎకరానికి రూ.30 వేల పెట్టుబడి పెట్టి రైతులు వరి సాగు చేశారన్నారు. పంటకు నీరు లేకపోవడం పొలాలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం నీరు విడుదల చేయకపోతే అన్నదాతలు అప్పులపాలు కావడంతో పాటు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శీలం శ్రీను, పిన్నపురెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

### నీటి ఎద్దడిపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి

పాలకవీడు : మండలంలో పలు గ్రామాల్లో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి అనంతప్రకాశ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పలు గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే గ్రామాల్లో మంచినీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని పేర్కొన్నారు.

## కాల్వపల్లిలో విద్యార్థుల శ్రమదానం



గ్రామంలోని మురుగు కాల్వను శుభ్రపరుస్తున్న డిగ్రీ విద్యార్థులు

హుజూర్‌నగర్, మార్చి 3 : ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన మూడు రోజుల శీతాకాల శిబిరం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా కాల్వపల్లి ప్రాథమిక పాఠశాల గదులను శుభ్రపరిచి, గ్రామంలోని మురుగు కాల్వల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని విదార్థులు తొలగించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం అధికారి డాక్టర్ నగేశ్, అధ్యాపకులు శ్రీనివాస్‌రావు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నూతనకల్, మార్చి 3 : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై నిర్దిష్టమైన ప్రణాళిక ప్రకటించి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు అశోక్‌కుమార్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని విద్యార్థి, నిరుద్యోగ సమస్యలను పరిష్కారిస్తామని హామీలు ఇచ్చిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడి మృతి

పెన్‌పహాడ్, మార్చి 3 : రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటన మండలంలోని సింగారెడ్డిపాలెంలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న మైలారపు వెంకన్న (43) బైక్‌పై సూర్యాపేటకు వెళ్తుండగా ప్రమాదశాత్తు అదుపుతప్పి రోడ్డుపై పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో జనరల్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. వెంకన్న గణిత ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా, ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎంగా సేవలు అందించారు. ఆయన భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## డబుల్ రోడ్డుగా విస్తరించనున్న గణపవరం రోడ్డు



మునగాలలో గణపవరం క్రాస్‌రోడ్డును సర్వే చేస్తున్న ప్రైవేట్ సర్వేయర్లు

మునగాల, మార్చి 3 : మునగాల నుంచి గణపవరం వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు డబుల్ రోడ్డుగా విస్తరించనున్నది. మునగాల నుంచి గరిడేపల్లి మండలం కీతవారిగూడెం వరకు ఉన్న ఈ రోడ్డు విస్తరణ పనులు తిమ్మారెడ్డిగూడెం శివారు వరకు జరిగాయి. కాగా మునగాల అండర్‌పాస్ నుంచి గణపవరం శివారు వరకు నిధులు సరిపోకపోవడంతో పనులు నిలిపోయాయి. నిలిచిన 4.5 కిలోమీటర్ల విస్తరణ పనులకు గాను ప్లాన్ వర్క్ కింద రూ.10 కోట్లు నిధులు మంజూరు కాగా టెండర్ కాల్‌ఫర్ అయినట్లు ఆర్‌అండ్‌బీ ఏఈ సత్యనారాయణగౌడ్ తెలిపారు. దాంతో బెంగళూరుకు చెందిన సాత్విక్ ఇంజినీరింగ్ కన్సలేటర్స్ ప్రతినిధులు ప్రవీణ్, సందీప్ టోటల్ స్టేషన్ టోపోగ్రఫి పరికరం ద్వారా నాలుగు రోజులు సర్వే నిర్వహించినట్లు చెప్పారు. సర్వేలో రోడ్డుకు ఇరువైపులా అటు 30, ఇటు 30 ఫీట్స్ సర్వే నిర్వహించినట్లు వెల్లడించారు. రోడ్డు సెంటర్ నుంచి అటు 18 ఫీట్లు, ఇటు 18 ఫీట్ల స్థలాన్ని మాత్రమే వినియోగించుకుంటామని అపోహలు నమ్మొద్దని పేర్కొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం

బొడ్రాయిబజార్, మార్చి 3 : ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతి అని గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ మారోజు భారతీవిజయ్‌కుమార్ అన్నారు. 2008–09 సంవత్సర విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇస్మాయిల్, ఉటుకూరి రవీందర్, దామళ్ల యల్లయ్య, గంట యల్లయ్య, విజయ, నిర్మల, పూర్వ విద్యార్థులు వినయ్, అశోక్, ఖాలేద్ పాల్గొన్నారు.




ఆత్మీయ సమ్మేళనంలో గీతాంజలి పూర్వ విద్యార్థులు